## క్లుప్తంగా

### ప్రచార కమిటీ చైర్మన్‌గా వాసుదేవరెడ్డి



గూడూరు: మానుకోట జిల్లా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్‌గా మండలంలోని తీగలవేణి ఎంపీటీసీ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవరెడ్డిని నియమిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### ఎన్‌ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడిగా చంటి



మహబూబాబాద్ రూరల్: ఎన్‌ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడిగా మహబూబాబాద్ లెనిన్ నగర్ కాలనీకి చెందిన బల్లెం చంటిని నియమించామని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి తెలిపాడు. డీసీసీ కార్యాలయంలో అయ్యప్పరెడ్డికి ఆదివారం నియామకపత్రం అందజేశాడు.

# పథకాల అమలులో దేశంలోనే ఆదర్శం



శ్రీరామగిరిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శంకర్ నాయక్



మేచరాజుపల్లిలో శంకర్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్

నెల్లికుదురు: నిరుపేదల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశంలోనే కేసీఆర్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచి తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్ స్థానం నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని కాచికల్, ఎర్రబెల్లిగూడెం, సొల్లతండా, బడితండా, మేచరాజుపల్లి, ఇనుగుర్తి మండలం పెద్దతండా, చిన్నముప్పారం, లక్ష్మీపురం గ్రామాలల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆదివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలల్లో ప్రజలు శంకర్‌నాయక్ బ్రహ్మరథ పట్టారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అభివృద్ధిని మరచి నోట్ల కట్టలతో ఓట్ల కోసం వస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మాయ మాటలకు మోసపోతే గోసపడతామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే ఐదేళ్లు పాలేరుగా పనిచేసే బాధ్యత నాదన్నారు. మండలంలోని బంజర, శ్రీరామగిరిలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి శంకర్ నాయక్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, రైతు సమితి జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజి నాయక్, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, నాయకులు కిరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



ఎర్రబెల్లిగూడెంలో గొర్రెపిల్లను అందజేసిన గొల్ల కురుమలు

### కాంగ్రెస్ పార్టీలో చేరిక

గార్ల: గార్లలోని గంగపుత్ర, ముదిరాజ్ కులస్తులకు చెందిన 40 కుటుంబాలు ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గంగపుత్ర, ముదిరాజ్ సంఘం నాయకులు మైసా కుమార్, బోయిని అంజయ్య, తిరుపతిదాస్, పి వీరన్న, మైసా రమేష్, మైసా ఐలేష్, బాదం సురేందర్, చీమల వెంకన్న, కుమార్, సాంబయ్య, సంపత్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.



గార్ల: కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారం ఎంపీటీసీ సభ్యురాలు లూనావత్ రాధ, పెద్దనాగారం మాజీ సర్పంచ్ లూనావత్ జ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రు నాయక్ అధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లూనావత్ సీతారాంనాయక్, మైనార్టీ సెల్ మండల కన్వీనర్ ఎస్‌కె.రఫీ, వస్త్రాంతండా ఉప సర్పంచ్ గుగులోతు రమేష్, ఇద్దరు వార్డుల సభ్యులతో పాటుగా 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అవినీతిపై కమిషన్ వేస్తాం

గార్ల: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవినీతి అక్రమాలపై కమిషన్ వేసి దోచుకున్న సొత్తును రికవరీ చేస్తామని మాజీ ఎంపీ ధరావత్ రవీందర్‌నాయక్ అన్నారు. ఆదివారం రాష్ట్రంలో బీజేపీ మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబం నియంత, దొరలపాలన కొనసాగిస్తూ లక్షల కోట్ల రూపాయలు దోచుకుందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తుందని ఆరోపించారు. సమావేశంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్.విమల్‌కుమార్‌జైన్, నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్, మండల అధ్యక్షుడు జశ్వంత్ ఠాకూర్, నాగరాజు, బుచ్చిబాబు, జంపాల శ్రీను పాల్గొన్నారు.

# బీజేపీతోనే దళితులకు న్యాయం

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్



ప్రచారంలో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ రూరల్: దళితులకు బీజేపీతోనే న్యాయం జరుగుతుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సీతలతండా, వేమునూరు, చిన్నకిష్టాపురం, నేతాజీతండా, ఉత్తరతండా, గుర్రాలగుట్టతండా, ఈర్యతండాల్లో హుస్సేన్‌నాయక్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను, రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులుగా చెప్పుకుంటుందని విమర్శించారు. అన్ని సంక్షేమ పథకాలకు కేంద్రమే నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీ ఎన్నడు కూడా మాట్లాడలేదని, 1994 నుంచి మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం కొట్లాడుతూ పోరాడుతున్నారన్నారు. మాదిగల విశ్వరూప సభలో నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణపై న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కమలం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీజేపీ జిల్లా, మండల అధ్యక్షుడు వద్దిరాజు రామచందర్ రావు, పసుపులేటి నవీన్ నాయుడు, చీకటి కిరణ్ కుమార్, శ్రీనివాసు, రాజేష్, రాకేశ్, మహేష్, అశోక్, రాంసింగ్, గణేష్, స్వరూప, రాంబాబు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి

గూడూరు/గార్ల: మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, నాయకులు ఖాసీం, శ్రీపాల్‌రెడ్డి, వెంకన్న, కొమ్మాలునాయక్, వీరస్వామి, స్వామి, వెంకన్న వెంకట్‌రెడ్డి, శంషాద్‌బేగం, నానిగౌడ్, రాము, నవీన్ ఉపేందర్ పాల్గొన్నారు.



గూడూరు: ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

### రాష్ట్రం అప్పుల పాలు

నెహ్రూసెంటర్: బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలయిందని, అవినీతి పెరిగిపోయిందని కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలను ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అవినీతి, కుటుంబ పాలనను తరిమి కొట్టాలని కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, సూర్యం, వెంకటేశ్వర్లు, కె.భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

**కులాల మధ్య చిచ్చు పెట్టొద్దు**

బయ్యారం: రాజకీయ అవసరాల కోసం ఇల్లెందు నియోజకవర్గంలో కులాల మధ్య చిచ్చు పెట్టొద్దని కాంగ్రెస్ పార్టీ అనుబంధ గిరిజన సంఘాల నాయకులు సుధాకర్, రవి, మధుకర్‌రాజు ఆదివారం తెలిపారు.

# ఆశీర్వదిస్తే ఐదేళ్లు సేవ చేస్తా..



గూడూరులో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు



తొర్రూరు డివిజన్ కేంద్రంలో వాకర్స్‌తో ఎర్రబెల్లి దయాకర్‌రావు

- కాంగ్రెస్‌వి వారంటీ లేని గ్యారంటీలు
- బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు: ఆశీర్వదిస్తే మరో ఐదేళ్లు ప్రజాసేవ చేస్తామని బీఆర్ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. డివిజన్ కేంద్రంలో యతిరాజారావు పార్కులో ఆదివారం ఆయన వాకర్స్‌ను కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం వారితో సరదాగా వాలీబాల్ ఆడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసగించేందుకు సిద్ధమైందన్నారు. కాంగ్రెస్ పార్టీవి వారంటీ లేని గ్యారంటీలు అని దుయ్యబట్టారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మూడు గంటల కరెంట్, ఏడాదికో ముఖ్యమంత్రి మారడం గ్యారంటీ అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ సీఎం కేసీఆర్‌నే అన్నారు. నియోజకవర్గానికి డాలర్లతో గెస్టులు వస్తున్నారని, వారికి తగు రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఎన్నో అభివృద్ధి పనులు చేశా..**

పాలకుర్తి: నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పనులు చేశానని ఇంకా చేయాల్సివి ఉన్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలో శాతపురం, ఈరవెన్ను, బమ్మెర, గూడూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రితో పాటు ఆయన సతీమణి ఉషాదేవి పాల్గొని మాట్లాడారు. తాగు, వ్యవసాయానికి నీరు, 24 గంటలు విద్యుత్, రోడ్లు, పాఠశాలలకు నిధులు, వల్మిడి, బమ్మెర, పాలకుర్తిలో నిధులు మంజూరి చేసి కవులు, కళాకారుల నిలయాలుగా మార్చడం జరిగిందని అన్నారు. నిరుద్యోగులకు ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయడంలో మన నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని అన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎర్రబెల్లి ఉషాదేవి

**మరిన్ని సదుపాయాలు..**

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజలకు మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కల్పన జరుగుతుందని మంత్రి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నాగారం ఏరియాలో ఉన్న శివసాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అయ్యప్ప క్వార్టర్స్ వారి బ్రోచర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దయాకర్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానుల సమావేశం జరిగింది.



కొడకండ్ల: బీఆర్ఎస్‌లో చేరిన బెస్ట్‌ఫ్రెండ్స్ సభ్యులు

**బీఆర్ఎస్‌లో చేరిక**

కొడకండ్ల: మండల కేంద్రానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆసీఫ్ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సంస్థ నిర్వాహకులు అరుణ్‌గోపాల్, కొండ్రాతి నరేష్, చిలుసాని రవి, చెరుకు సంధ్యారాణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు.

**ఎర్రబెల్లి తరఫున ప్రచారం**

పాలకుర్తి టౌన్: మంత్రి దయాకర్‌రావు తరఫున ఆదివారం మండల కేంద్రంలోని 51వ బూత్‌లో మాజీ సర్పంచ్ కమ్మగాని అంజనేయులు, నాయకులు నాగేశ్వర్, చక్కు పరమేశ్వర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కమ్మగాని సారయ్య, వెంకన్న, రాములు, మామిండ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారు: మురళీనాయక్

కేసముద్రం: బీఆర్ఎస్, బీజేపీలు తప్పుడు హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసగించారని, ఇప్పుడు అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలంతా చూస్తున్నారని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పెనుగొండ, నర్సింహులగుడెం జీపీ, మర్రితండా జీపీ, బేరువాడ, రంగాపురం, సర్వాపురం తండాజీపీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏం లేదన్నారు. జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని, సంక్షేమ పాలనను అందిస్తుందన్నారు. కాగా పెనుగొండ గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మురళీనాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, బండారు వెంకన్న, కొయ్యాడ అశోక్, కాలె కట్టయ్య, గొల్లపల్లి మహేందర్, గంధసిరి శ్రావణ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం**

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళీనాయక్ గెలుపు కోరుతూ మహబూబాబాద్ మండలంలోని వీఎస్.లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న, ఓబీసీ మండల అధ్యక్షుడు పుణ్యపుర్తి ఐలయ్య, ముదారి బుచ్చయ్య, లింగన్న, గోవర్ధన్, పాపయ్య, యాదగిరి, సత్యనారాయణ, నరేష్ పాల్గొన్నారు. మండలంలోని చోక్లతండా గ్రామపంచాయతీ పరిధిలో మురళీ నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో భూక్య సుందర్, మురళీ, పాపిరెడ్డి, పంతుల్య, కృష్ణ, హోల్యానాయక్ పాల్గొన్నారు.



కేసముద్రం: ప్రచారంలో మాట్లాడుతున్న మురళీనాయక్



కేసముద్రం: పెనుగొండలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మురళీనాయక్



కేసముద్రం: పెనుగొండలో ప్రజలను ఓట్లు అడుగుతున్న మురళీనాయక్

**బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలి**

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో నిరంకుశ పాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చరమగీతం పాడాలని మానుకోట మున్సిపల్ మాజీ చైర్మన్ ఉమా మురళీనాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పూసపల్లిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులే బాగుపడ్డారని, సామాన్య, పేద ప్రజలను, నిరుద్యోగులను, విద్యార్థులను, వృద్ధులను, ప్రభుత్వ ఉద్యోగులను గాలికి వదిలేశారన్నారు. మురళీనాయక్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ జిన్నా రెడ్డి పద్మ, నాయకులు దుప్పటి వినయ్, శ్రీపాల్ రెడ్డి, కుమార్, శ్రీనివాస్, మహేష్, రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీకి రాజీనామా

మహబూబాబాద్ అర్బన్: బీజేపీ సభ్యత్వానికి, మానుకోట జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు అమనగల్ వైస్ ఎంపీపీ ఎల్తి మల్లయ్య గౌడ్ ఆదివారం తెలిపారు. నాలుగు సంవత్సరాలకు పైగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేశానని, కానీ బయట ప్రజలు ఊహించినంత క్రమశిక్షణ పార్టీలో గాని నాయకత్వంలో గాని లేదన్నారు.

### నగదు స్వాధీనం

డోర్నకల్: డోర్నకల్ శివారు చెక్‌పోస్టు వద్ద ఆదివారం ఓ వ్యక్తి వద్ద నగదును చెక్‌పోస్టు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన నాగేశ్వర్‌రావు ఖమ్మం నుంచి డోర్నకల్ చెక్‌పోస్టు మీదుగా వెళ్తుండగా సిబ్బంది తనిఖీ చేయగా రూ.94,400 నగదు లభ్యమైంది. నగదుకు సంబంధించి రశీదులు లేకపోవడంతో సిబ్బంది నగదును సీజ్ చేశారు.

### కాంగ్రెస్ నుంచి బహిష్కరణ

గూడూరు: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌ను పార్టీ నుంచి ఆరు సంవత్సరాలపాటు బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ చర్యల కమిటీ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెబల్ అభ్యర్థిగా నిలబడడం క్రమశిక్షణ చర్యలకు విరుద్ధమని తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడంపై బహిష్కరించామని పేర్కొన్నారు.

### బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతు

గార్ల: ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకే ఎల్‌హెచ్‌పీఎస్ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గణేష్‌నాయక్, మాలోత్ సురేష్‌నాయక్ ఆదివారం తెలిపారు. శంకర్‌నాయక్, రాజునాయక్, మోతీలాల్, దేవ్యానాయక్ పాల్గొన్నారు.

# గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..



కొత్తగూడ: మాట్లాడుతున్న సీతక్క



ఏటూరునాగారం: మాట్లాడుతున్న రవీందర్

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

కొత్తగూడ: తన దగ్గర డబ్బులు లేవు మిమ్మల్నే నమ్ముకున్నా గెలిపిస్తే మంత్రిగా రెండు మండలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క హామీ ఇచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోలేదని తనపై అక్కసు సాధించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో మా అక్కా అంటూ సంబోధించిన వారే నేడు తనను ఓడించేందుకు కోట్ల రూపాయలు, మద్యంతో గ్రామాల్లోకి తమ అనుచరులను పంపారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, సర్పంచ్‌లు మల్లెల రణధీర్, వజ్జ వెంకటలక్ష్మి, ఎంపిటీసీలు జంపయ్య, సాలూకి, పుష్పలత, నాయకులు చల్ల నారాయణరెడ్డి, సారయ్య, మొగిళి, తదితరులు పాల్గొన్నారు.

**సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించాలి**

ఏటూరునాగారం: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు సంబంధించిన అంశాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినందుకు సీతక్కను గెలిపించుకోవాలన్నారు.

కన్నాయిగూడెం: కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.అప్సర్ పాషా అన్నారు. మండలంలోని బుట్టాయిగూడెంలో అధ్యక్షుడు అప్సర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. జెడ్పీటీసీ కరన్‌చంద్‌గాంధీ, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు ఉన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కను గెలిపించాలని తుడుందెబ్బ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. తుడుందెబ్బ నాయకులు సీతక్కకు మద్దతుగా గ్రామంలో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. తుడుందెబ్బ జిల్లా నాయకులు కొరగట్ల లక్ష్మణ్‌రావు, కుంజ నారాయణ, పాయం కోటేశ్వర్‌రావు, అన్నబోయిన సమ్మయ్య, ఈక నర్సయ్య, మంగపేట మండల అధ్యక్షుడు పాదేం నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎట్టి సారయ్య పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం: కనకయ్య



గార్ల : వేదనాయకపురంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో కనకయ్య



ఇల్లెందు రూరల్ : పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న విజయ్‌బాబు

గార్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఆ వెంటనే ఆరు గ్యారంటీలను అమలుచేయడం ఖాయమని ఇల్లెందు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య స్పష్టం చేశారు. గార్ల మండలంలోని పుల్లూరు, రాజుతండా, బీఆర్ఎస్‌తండా, చిన్నబంజర, పోచారం, కోట్యానాయక్‌తండా పంచాయతీల్లో ఆదివారం ఆయన రోడ్‌షో ద్వారా ప్రచారం చేశారు. ఈసందర్భంగా కనకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. సంక్షేమ పాలన కోసం ప్రజలు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కాగా, బీఆర్ఎస్‌తండా, వేదనాయకపురం గ్రామాల నుంచి పలు పార్టీల నాయకులు, కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి నకయ్య కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మితో పాటు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మువ్వ విజయబాబు, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, ఎస్.వెంకట్‌రెడ్డి, దనియాకుల రామారావు, కట్టెబోయిన శ్రీనివాసరావు, తాళ్లపల్లి కృష్ణగౌడ్, గుండా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక**

బయ్యారం: బయ్యారం మండలంలోని రామచంద్రాపురానికి చెందిన ఐదుగురు వార్డు సభ్యులు ఆదివారం కోరం కనకయ్య సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సునామీలో బీఆర్ఎస్ పతనం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం సర్పంచ్ పోలబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు అశోక్, గోవింద్, బాలు, శ్రీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లెందులో కాంగ్రెస్‌దే విజయం**

ఇల్లెందు రూరల్: ప్రజల నుంచి వస్తున్న స్పందనతో ఎన్నికల్లో ఇల్లెందులో కాంగ్రెస్ విజయం ఖాయమైపోయిందని పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ మువ్వా విజయ్‌బాబు అన్నారు. ఇల్లెందు మండలంలోని సుభాష్‌నగర్ గ్రామపంచాయతీ లలితాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఖాజా పాషా సహా 50 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి విజయ్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇల్లెందులో బలమైన పార్టీగా ఉన్న కాంగ్రెస్ ఖాయం అన్నారు. కనకయ్యకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు సభ్యుడు కోటి, కౌన్సిలర్లు నవీన్, రవి, నాయకులు జానీ, ధనుంజయ్, మేకల వెంకటేశ్వర్లు, కనకయ్య, బండ కృష్ణ, సౌందర్య, సత్యం, ఇర్ప లక్ష్మయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.